## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన ఠాగూర్ పాఠశాల విద్యార్థులు







**నెల్లూరు ఆత్మకూరు ఏఎస్ పేట ఏప్రిల్ 30(సీమ కిరణం న్యూస్) :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు పాఠశాలకు చెందిన బి సాత్విక్ 600మార్కులకు గాను 584 మార్కులు సాధించారు అలాగే పివి హేమ శృతి 583 మార్కులు సయ్యద్ అబ్రార్ హుస్సేన్ 572 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు అలాగే పాఠశాలలోనే 550 మార్కుల పైన పదిమంది విద్యార్థులు సాధించగా 5 00 మార్కుల పైన 24 మంది విద్యార్థులు సాధించినట్లు కరస్పాండెంట్ వెంకటరమణ రెడ్డి ప్రధానోపాధ్యాయులు కే దొరసామిరెడ్డిలు తెలిపారు ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు

## పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటిన శ్రీ సుధా స్కూల్







**డోన్ టౌన్, ఏప్రిల్ 30,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని శ్రీ సుధా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మరోసారి అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన గాజ పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గర్వకారణమయ్యారు. టాప్ అచీవర్స్‌గా లక్ష్మీ ప్రియా పి, లాస్య ఎస్ ఇద్దరూ 600లో 596 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలవగా, అక్షరా డి, జాహ్నవి జి 594 మార్కులతో తదుపరి స్థానాలు దక్కించుకున్నారు. మొత్తం 9 మంది విద్యార్థులు 590కి పైగా, 26 మంది 580కి పైగా, 68 మంది 550కి పైగా, 117 మంది 500కి పైగా మార్కులు సాధించడం విశేషం. లిఖిత, దీక్షిత, షాహిద్, సమీరా, సాయి కార్తిక్ తదితరులు కూడా ఉన్నత మార్కులతో మెరిసి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ అద్భుత విజయానికి కారణమని శ్రీ సుధా పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

## రోడ్ ట్యాక్స్ ఎగవేతపై కఠిన చర్యలు
## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు రూ.4.67 లక్షల జరిమానా



**డోన్ టౌన్, ఏప్రిల్ 30,(సీమ కిరణం న్యూస్):** నంద్యాల జిల్లా డోన్ పట్టణ సమీపంలోని అమకతాడు టోల్ ప్లాజా వద్ద గురువారం తెల్లవారుజామున వరకు నిర్వహించిన సాధారణ తనిఖీలలో రవాణా శాఖ అధికారులు కీలక ఉల్లంఘనను గుర్తించారు. కర్నూలు నగరానికి చెందిన ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు (నంబర్: ఞూ39ఔూ5008) ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్యాక్స్ చెల్లించకుండా నడుస్తున్నట్లు బయటపడింది.సమాచారం ప్రకారం, ఈ బస్సు కర్నూలు నుండి బెంగళూరుకు ప్రయాణికులతో వెళ్లి, ఒక వివాహ కార్యక్రమంలో పాల్గొని తిరిగి కర్నూలుకు వస్తుండగా తనిఖీలకు చిక్కింది. రోడ్ ట్యాక్స్ చెల్లించకుండా వాణిజ్య ప్రయాణం నిర్వహించినందుకు అధికారులు బస్సుపై కేసు నమోదు చేసి రూ.4,67,750/- జరిమానా విధించారు.అనంతరం, బస్సును స్వాధీనం చేసుకుని డోన్ ఆర్టీసీ డిపోకు తరలించారు. ఈ చర్యను మోటారు వాహనాల తనిఖీ అధికారి టి. క్రాంతి కుమార్ పర్యవేక్షణలో చేపట్టారు. రవాణా నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

# ప్యాపిలి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ








చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

ఎస్పీ సునీల్ షొరాణ్ ఐ పీ ఎస్





**ప్యాపిలి ఏప్రిల్ 30 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ పేర్కొన్నారు. గురువారం ఎస్పీ ప్యాపిలి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలు, సిసి టి ఎస్ పనితీరుపై స్వయంగా పరిశీలించరు. అనంతరం మండలంలోని నేరాల సరళిపై సిబ్బందితో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉందని, అయితే గత ఏడాది కాలంగా కొన్ని గ్రామాల్లో కొన్ని అనుకోని సంఘటనలు జరిగాయని మరియు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు.నాటుసారా తయారీ, విక్రయాల నియంత్రణలో మరియు జూదం అరికట్టడంలో ప్యాపిలి పోలీసులు చూపిన చొరవను ఎస్పీ అభినందించారు. తనిఖీల్లో భాగంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అక్రమ మద్యం, నాటు సారాయి, జూదం, మట్కా మొదలగు వాటి నిర్మూలనకు తీసుకున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఆన్‌లైన్ మట్కా, బెట్టింగ్ మరియు జూదం ఆడేవారికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. "ఆన్‌లైన్ వేదికగా ఆడుతున్నప్పటికీ, నిందితుల ఆర్థిక లావాదేవీల రికార్డులు మా వద్ద ఉంటాయి. అటువంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ ప్రజలందరిది. ప్రజలకు ఎటువంటి వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలు ఉన్నా నిస్సంకోచంగా పోలీస్ స్టేషన్‌ను , సర్కిల్ ఆఫీస్‌ను గానీ సంప్రదించవచ్చు. అక్కడ సమస్య పరిష్కారం కాకపోతే డీఎస్పీ లేదా నేరుగా నన్ను సంప్రదించవచ్చు. పోలీసులు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటారు అని ఆయన తెలిపారు. ముఖ్యంగా నాటుసారా విక్రయాలు, జూదం వంటి సామాజిక రుగ్మతలపై సమాచారం అందించి ప్యాపిలిని ఒక ప్రశాంతమైన, అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జలధుర్గం ఎస్సై అనిల్ కుమార్, ఏఎస్సై శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం



NAME : KALVA VIGNATHA
H.T.NO.2621100029
MARKS : 597 /600



NAME : SHAIK SHAIFTHA
H.T.NO. 2622101665
MARKS : 597 /600







**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 30, (సీమకిరణం న్యూస్):** పదో తరగతి పరీక్ష ఫలితాలలో మరోసారి కర్నూలు, నంద్యాల నారాయణ ప్రభంజనం సృష్టించింది. కర్నూలు నారాయణ విద్యాసంస్థల కోర్. డీన్. శ్రీ.పి. లింగేశ్వర రెడ్డి విద్యార్థులను ప్రసంసించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. తమ విద్యాసంస్థల ఫలితాలను ఈ విధంగా వివరించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులు గాను కె.విఘ్నత 597 మార్కులు, షేక్. ఫైస్తా 597 మార్కులు మరియు టి. మేఘన 595 మార్కులు, జి. హారిక 594 మార్కులు, జె.గౌరి అక్షయ 594 మార్కులు, పి.ఉష 593 మార్కులు, ఎస్. పాణింద్ర రెడ్డి 593 మార్కులు, సి.సహానా 593 మార్కులు, పి. వరుణ్ సంతోష్ రెడ్డి 593 మార్కులు, సి. తేజశ్రీ 593 మార్కులు వచ్చాయి. అలాగే 597 మార్కుల పైన ఇద్దరు, 595 మార్కుల పైన ముగ్గురు, 590 మార్కుల పైన 30 మంది, 585 మార్కుల పైన 65 మంది, 580 మార్కుల పైన 117 మంది, 570 మార్కుల పైన 218 మంది, 550 మార్కుల పైన 404 మంది, 500 మార్కుల పైన 704 మంది విద్యార్థులకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కర్నూలు నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి. లింగేశ్వర రెడ్డి , డి.జి.ఎమ్. టి.గోవర్ధన్ రెడ్డి, ఎ.జి.ఎమ్. ఎస్. రమేష్ కుమార్, ఎ. ప్రశాంత్ కుమార్, క్లస్టర్ ప్రిన్సిపాల్స్ ఎమ్. అన్వర్ బాషా, పి. రామాంజనేయులు, ఎమ్. శ్రీనివాస రెడ్డి, కో ఆర్డినేటర్స్ పి. భాగ్యలక్ష్మీ, బి. శ్రీహరి, శివ కుమార్, ప్రిన్సిపాల్స్ ఆర్.ఎమ్.డి. అల్తాఫ్, ఎస్. దీనేష్ కుమార్, వి. నాగరాజు, కె.సత్యనారాయణ రెడ్డి, అజీజ్ బాషా, నిజెందర్ గౌడ్, శ్రీలక్ష్మి, సురేష్, అంజలి, రవీంద్ర, మాధవి మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కౌలు రైతులను ఆదుకోండి







**వెల్దుర్తి, ఏప్రిల్ 30, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తి మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు గ్రామ విఆర్ఓ లకు మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డు జారీ చేయాలని ఆదేశించారు. అర్హులైన కౌలు రైతులందరూ గ్రామ విఆర్ఓ లేదా రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి కౌలు కార్డును పొందాలని తెలియజేయడం జరిగింది 11 నెలలు మాత్రమే కావున కౌలు కార్డులు జారీ చేయడం వల్ల భూ యజమానులకు ఎటువంటి నష్టం జరగదని కవులు రైతులకు వ్యవసాయ రాయితీ పథకాలు కౌలు రైతులు కౌలు కార్డులు పొంది పంట నమోదు చేసుకోవడం వలన ఉచిత పంట బీమా సున్నా వడ్డీ పంట నష్టం పరిహారం బ్యాంకులో పంట రుణాలు కనీసం మద్దతు ధర పై పంటను దిగుబడి అమ్మకం పంట నమోదు వంటి పథకాలు లబ్ధి పొందవచ్చు కౌలు రైతులు కౌలు కార్డులను తీసుకొని మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రమును సంప్రదించాలన్నారు. ఏ డి ఏ,పత్తికొండ మోహన్ విజయ్ కుమార్, డిప్యూటీ తాసిల్దారు, మండల వ్యవసాయ అధికారి, ఏ ఈ ఓ ఎస్ అజయ్, మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా,సంధ్య, విఆర్వోలు రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

